సంగారెడ్డి మెదక్
సోమవారం 21 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:10



2 లో

## హామీలు ఎన్నో.. నీళ్లు మాత్రం లేవు

# మూడు నోటీసులు..

# మరి చర్యలు ఎప్పుడు?



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని మనసాన్పల్లి గ్రామం గ్రామ శివారులో లక్ష్మారెడ్డి గూడ సమీపంలో భారీ ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణం చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి పేర్కొన్న నేపథ్యంలో.. మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా అసలు చర్యలు ఎప్పుడు..

మిగతా 2 లో

- అనుమతులు లేకుండానే భారీ ప్రహరీ గోడ నిర్మాణం..
- మూడు నోటీసులు ఇచ్చినా.. తదుపరి చర్యలపై నిశ్శబ్దం?
- నేడు సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం అంటున్న పంచాయతీ కార్యదర్శి







ప్రజాజ్యోతి

31 Aug 2026 - Page 7

అనుమతులు రాకుండానే భారీ ప్రహరీ గోడ!



ప్రజాజ్యోతి

అక్రమ నిర్మాణాలకు జిల్లా పంచాయతీ శాఖ 'రక్షణ కవచం'నా..?



ప్రజాజ్యోతి

ప్రజా జ్యోతి ఎఫెక్ట్

నోటీసులు ఒకవైపు..

అక్రమ నిర్మాణాలు మరోవైపు!

రెండో నోటీసు జారీ..

నోటీసు జారీ చేసిన గంట గడవకముందే నిర్మాణ పనులు కొనసాగింపు?



ప్రజాజ్యోతి

# మూడు నోటీసులు.. మరి చర్యలు ఎప్పుడు?

మొదటిపేజీ తరువాయి







### మూడు నోటీసులు.. అయినా కథ ఎక్కడికి?

మన్నాన్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 36, 37, 40, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 80, 81, 82, 83, 84, 85, 86 ప్రాంతాల్లో మూడు నోటీసులు జారీ చేసిన కానీ ప్రహరీ గోడ పనులు యధావిధిగా పంచాయతీ అధికారులను లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

భారీ ప్రహరీ గోడకు పంచాయతీ అనుమతులు లేవు. ఈ నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సంబంధిత వారికి మూడు నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ అధికారులు వెల్లడించారు.

### పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ

“ప్రహరీ గోడకు ఎలాంటి అనుమతులు లేవు. ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేశాం. సోమవారం తగిన చర్యలు తీసుకుంటాం.

అయితే మూడు నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా తదుపరి చర్యలు ఏమిటి? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

### నోటీసులతోనే సరిపెట్టుకుంటారా?

అనుమతులు లేవని అధికారులు చెబుతున్న నిర్మాణంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయా? లేక మరోసారి నోటీసులతోనే వ్యవహారం ముగుస్తుందా? అనే చర్చ స్థానికంగా సాగుతోంది. “నోటీసులు ఇవ్వడం మాత్రమేనా.. నిబంధనల అమలు ఎక్కడ?” అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఎకరా విలువ సుమారు రూ.5 కోట్లు..

ఈ ప్రాంతంలో భూముల విలువ ఎకరాకు సుమారు రూ. 5 కోట్ల వరకు ఉంటుంది. ఇంతటి విలువైన భూముల్లో నిర్మాణాలపై వస్తున్న ఆరోపణలను సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

మూడు నోటీసులు జారీ చేశారు. అనుమతులు లేవని అధికారులే చెబుతున్నారు..

మరి చర్యలు ఎప్పుడు?

సోమవారం చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు మాట నిలబెట్టుకుంటారా?

లేక.. ఈ వ్యవహారం కూడా “నోటీసులు జారీ చేశాం” అనే దశలోనే ఆగిపోతుందా?

మనసాన్పల్లి ప్రహరీ గోడలపై పంచాయతీ అధికారుల తదుపరి చర్యల కోసం స్థానికులు ఎదురుచూపులు.

---

# హామీలు ఎన్నో.. నీళ్లు మాత్రం లేవు

మొదటిపేజీ తరువాయి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

కొల్చారం మండలం (పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలో) ఇక్కడ ఉన్న దాదాపు 50 కుటుంబాలు గత నాలుగు ఏళ్లుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. పరిస్థితిసమస్య పరిష్కారం కోసం మూడేళ్ల క్రితం మెదక్–హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలో దర్గా వెనుక భాగంలో ఒక రక్షిత మంచి నీటి ట్యాంక్‌ను నిర్మించారు. అయితే ఇప్పటివరకు దానికి నీటి కనెక్షన్ ఇవ్వలేదు. సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నికల సమయంలో వారం రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ నాని హామీ ఇచ్చారని స్థానికులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితి సమస్య పరిష్కారం కాకపోగా, వారం లేదా పది రోజులకు ఒకసారి మాత్రమే నీరు వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సమస్యపై ఎవరైనా యువకులు ప్రశ్నిస్తే సర్పంచు ఉపసర్పంచ్ కేసులు పెట్టిస్తున్నారని మహిళలు ఆరోపించారు తమ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఎస్సై పోతన శెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి పోచయ్యలను వివరణ కోరేందుకు ప్రయత్నించి సమస్యను పరిష్కరిస్తానని వారికి విన్నయించడం జరిగింది.



ప్రజాజ్యోతి

సోమవారం 21 సెప్టెంబర్ 2026

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలి

## - పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్





మెదక్ (ప్రజా జ్యోతి)

పండుగ వేళ యువత అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బాధ్యతగా వ్యవహరించాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల మైదానంలో హనుమాన్ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎస్సై మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక ధృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. యువత తమ అమూల్యమైన సమయాన్ని క్రీడల వైపు మళ్లిస్తూ, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మైదానంలో యువత ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుండటాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా యువత మండపాల నిర్వహణకు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని ఎస్సై కోరారు ముఖ్యంగా గణేష్ నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రమాదాలను తావు లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరి సహకారంతో పండుగలను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీ పడగా యువత కేరింతలో క్రీడాభిమానుల సందడితో క్రీడా ప్రాంగణము పండగ వాతావరణాన్ని తలపించింది క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా టోర్నమెంట్ నిర్వహించారు.

# వేల్పుగొండలో ఘనంగా 'హెరిటేజ్ వాక్'








ముఖ్యఅతిథిగా మంచు విష్ణు కూడా పాల్గొనడం జరిగింది.

మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలో ఆదివారం నాడు చారిత్రక వారసత్వ సంపదపై అవగాహన కల్పించేందుకు 'హెరిటేజ్ వాక్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "మెతుకుసీమ వైభవం" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్ర పరిశోధకులు, మెతుకుసీమ చరిత్రకారుడు బుర్ర సంతోష్
ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు.
ఈ హెరిటేజ్ వాక్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనవారు
గ్రామ సర్పంచ్ శ్రీ నీరుడి దాసు
ఉప సర్పంచ్ శ్రీ సుధాకర్
సిటిజన్స్ ఫోరమ్ అధ్యక్షులు శ్రీ కొండల్ రెడ్డి
చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం వేల్పుగొండ
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మొదటగా వేల్పుగొండలోని అతి ప్రాచీనమైన శ్రీ తుంబురేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్మాణ శైలి, శిల్పసంపద మరియు దాని చారిత్రక ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. బుర్ర సంతోష్ గౌడ్ మెదక్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేస్తున్నారు ఇందులో భాగంగా మెదక్ జిల్లా మెదక్ చర్చ్ పోచారం అభయారణ్యం ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం ఏడుపాయల వనదుర్గ భవాని మాత చెక్ డాం బారా కమాన్ వెల్దుర్తి మండలం కేంద్రంలో గల కాకతీయ తోరణం చుట్టుపక్కల ఉన్నటువంటి పురాతన శిల్పకళాన్ని వెలికితీయడానికి బుర్ర సంతోష్ ఎంతో కృషి చేస్తున్నారు పర్యటక దినంలో భాగంగా ప్రతి విషయాన్ని క్రోడీకరిస్తూ వాటి యొక్క చిత్రాలను సేకరించి కలెక్టర్ గారికి ఇట్ట క్రితమే మెమోరండాలు సమర్పించడం జరిగింది . పర్యాటక శాఖ కూడా కొద్ది రోజుల క్రితం మెదక్ ఖిలా కు తీసుకురావడం కూడా జరిగింది ఇందులో

# భక్తిభావంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

## విఘ్నేశ్వరుడికి మాజీ డిప్యూటీ స్పీకర్ ప్రత్యేక పూజలు.





**మెదక్ (ప్రజాజ్యోతి)**

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. హవేలిఘనపూర్ మండల కేంద్రంలోని భగత్‌సింగ్ గణేష్ మండపంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని ఆమె దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న భగత్‌సింగ్ గణేష్ మండలి సభ్యులను అభినందించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ సర్పంచ్ మ్యాకల సాయిలు, ఉపసర్పంచ్ వడ్ల రాజు, మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణం పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ళ. ఆంజనేయులు నాయకులు, న్యాయవాది జీవన్ రావు, సాప. సాయిలు, గణేష్ మండలి సభ్యులు, సత్యం గౌడ్, దొమ్మాట రవి, బాయికాడి పోచందర్, మన్నె శంకర్, సాయికుమార్, భక్తులు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో ఘనంగా వినాయకుడి నిమజ్జన ఊరేగింపు

## - ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు,వేషధారాలు.





**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 20:**

శివ్వంపేట మండల కేంద్రంలో గరుడ యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరి విశేష పూజలు అందుకున్న వినాయకుడు, ఆదివారం వైభవంగా నిమజ్జనానికి ఊరేగింపుగా బయలుదేరాడు, ఈ సందర్భంగా నిర్వహించిన గణనాథుని నిమజ్జన ఊరేగింపు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. శివ్వంపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో నిమజ్జన ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. డీజే వాయిద్యాలు, కళాకారుల ప్రదర్శనలు, వివిధ వేషధారణలతో కళాకారులు, చిన్నారులు, యువత పాల్గొనడంతో ఊరేగింపు సందడిగా సాగింది. కళాకారుల విన్యాసాలు, ప్రత్యేక వేషధారణలు చిన్నారులను, పెద్దలను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తులు గణనాథునికి జైజై కారాలు చేస్తూ నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఊరేగింపులో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, దానబోయిన కృష్ణ, ఓర్రె మల్లేష్, కమలయ్య గారి వెంకటేష్, వంజర్ నాగభూషణం, ఈసారపు రాజు గౌడ్, కోలా కిషన్, ప్రభులింగం గౌడ్, ఇసుగారి అరుణ్, లస్కర్ ఆంజనేయులు, ఈసారపు శ్రీనివాస్ గౌడ్, మెతుకు మల్లేష్, హరి, శ్యామ్, ఓరే మహేష్, కార్తీక్, సోను, భరత్, ఆంజనేయులు, పిఎన్జి యువసేన సభ్యులతో పాటు గరుడ యూత్ సభ్యులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రతిభ

**మెదక్ (ప్రజా జ్యోతి)**

ఓపెన్ నేషనల్ లెవెల్ ఆల్ స్టైయిల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో మెదక్ విద్యార్థుల ప్రతిభ  ఆదివారం హైదరాబాద్ లో ఓపెన్ నేషనల్ లెవెల్ ఆల్ స్టైయిల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ లో మెదక్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పోటీలను వరల్డ్ నాయకీమ్ కరాటే వారు హైదరాబాద్ లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించడం జరిగింది అని రెంజుకి షోతోకన్ కరాటే వ్యవస్థాపక అధ్యక్షులు నగేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కరాటే పోటీలకు 1000మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో అనన్య, మేగావార్షిక, సమ్రీన్ గోల్డ్ మెడల్స్ సాధించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ మాస్టర్, రాకేష్ మాస్టర్, నాగేంద్ర మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.




# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మెదక్ (ప్రజాజ్యోతి)**

పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట గ్రామ శివారులో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మల్లంపేట గ్రామానికి చెందిన కోరబోయిన సాయిలు (41) చేపలు పడుతూ జీవనం సాగించేవాడు. గత కొన్ని రోజులుగా పనికి వెళ్లకుండా ఇంటివద్దే ఉంటుండటంతో చిన్నపాటి అప్పులు అయినట్లు పోలీసులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం సాయిలు మద్యం సేవించి ఇంటికి రావడంతో, భార్య నాగరాణి "మద్యం ఎందుకు సేవించావు?" అని ప్రశ్నించింది. దీంతో కోపంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన సాయిలు, గ్రామ శివారులోని నర్సాద్రి కుంట సమీపానికి వెళ్లాడు.  ఆదివారం మధ్యాహ్నం అటువైపు వెళ్లిన స్థానికులు సాయిలు చెట్టుకు ఉరివేసుకొని ఉండటాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



## సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులుగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నియామకం



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా నారాయణఖేడ్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీసీ అధ్యక్ష పదవికి జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు పోటీ పడిన నేపథ్యంలో చివరకు నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డికి అవకాశం దక్కింది. చంద్రశేఖర్ రెడ్డి 1990 నుంచి 1992 వరకు జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘ నాయకుడిగా పనిచేశారు. అనంతరం 19961999 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 20002005 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. 20082014 వరకు డీసీసీ కార్యదర్శిగా, 20152025 వరకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలందించారు. మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కృష్ణారెడ్డి కుమారుడైన చంద్రశేఖర్ రెడ్డి, ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డికి సోదరుడు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆయనకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

# వినాయక నిమజ్జనానికి పక్కా ఏర్పాట్లు: ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

**మెదక్ (ప్రజాజ్యోతి)**



వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కద్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. నర్సాపూర్ లోని రాయరావు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల రాకపోకలు, వాహనాల పార్కింగ్, బారికేడింగ్, లైటింగ్ వంటి ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నర్సాపూర్ పట్టణంలోని శివాజీ యూత్ గణేష్ మండపాన్ని సందర్శించి, పాయింట్ బుక్ పరిశీలించి యువతతో మాట్లాడారు. ఎస్పీ వెంట డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, ఎస్సై రంజిత్ రెడ్డి మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సందర్శన మెదక్ మండలం కొంటూర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని



సూచించారు. చెరువు వద్ద బారికేడింగ్, విద్యుత్ దీపాలు, పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ అంశాలను పరిశీలించి, రద్దీని తట్టుకునేలా ముందుస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ కృష్ణమూర్తి, ఎస్సై సుమన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం



**జహీరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

వటండలం స్థానిక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో హిందీ ప్రచార సమితి అధ్యక్షురాలు ఉమామహేశ్వరి మరియు మహిళా అధ్యక్షులు మమత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక మండల విద్యాధికారి జి మాణయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే నరేష్ గౌడ్, పిఆర్ టీయు జిల్లా అధ్యక్షులు డా. తులసి రామ్ రాథోడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల హిందీ లెక్చరర్ భరత్ జాదవ్ జహీరాబాద్ జోన్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయు లు విద్యార్థులు అధికసంఖ్య లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో హిందీ ప్రచార సమితి జహీరాబాద్ అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి మాట్లాడుతూ హిందీ ద్వితీయ భాషగా ఉన్న మన రాష్ట్రంలో భాష పట్ల నిర్లక్ష్యం జరుగు తుంది. గతకొన్ని సంవత్సరాలుగా ఎల్ పిసెట్ నిర్వహించ కుండా భాషల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎల్ పి సెట్ నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి సమితి యొక్క మహిళా అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ మన ప్రాంతంలో హిందీ ప్రచార సమితి నీస్వర్గీయ ప్రకాష్ కుమార్ విద్యాలంకార స్థాపించడం వల్ల ఎందరో అభ్యర్థులు ఇక్కడ జరిగే పరీక్షలు రాసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. మన ప్రాంతంలో ఈ సంస్థ ఉండడం వల్ల దూరదూర ప్రాంతాల నుండి విద్యార్థులు ఇక్కడికి వచ్చి పరీక్షలు రాయడం వల్ల మన ప్రాంతంలో హిందీ భాష బాగా బలపడిందని ఆమె అన్నారు. తదుపరి స్థానిక మండల విద్యాధికారి జి మాణయ్య మాట్లాడుతూ మన ప్రాంతంలో అత్యధిక ముందు హిందీ భాష మాట్లాడే వారు ఉన్నారని, అందువల్ల ఈ ప్రచార సమితి ఎందరినో ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. తదుపరి జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కే నరేష్ గౌడ్, మాట్లాడుతూ... గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మం తస్మైశ్రీ గురువే నమః అని వేదాలలోని పురాణాలలోనూ ఇతిహాసాలలోను గురువులను ఉన్నత స్థానం లోనే



గౌరవించాలని అన్నారు. గురువు లేని విద్య గ్రుడ్డి విద్య అన్నారు. తల్లి దండ్రులు పిల్లలను జన్మనిస్తే వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఘనత ఒక ఉపాధ్యాయ లోకానికి దక్కినది అని, స్వార్థం లేని జీవితం కేవలం ఉపాధ్యా యులది అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదు అది మన జీవనోపాధి కల్పించిన భాష అన్నారు. హిందీ సాహిత్య ఇతిహాస్ కాలమాన ప్రకారం వీరగాత కాల్ భక్తి కాల్, రీతి కాల్, ఆధునిక కాల్, నాలుగు కాలాలుగా విభజించడం జరిగింది. ఈ నాలుగు కాలాలలో ఎందరో కవులు రచయితలు సాహిత్య కారులు ఉపన్యాస కారులు హిందీ భాషను ప్రజల గుండెలకు అతుక్కునే లా చేయడం వారి కృషి ఎంతో ఉంది అన్నారు. అందరి మన్నలను పొందిన ఈ భాష ను భారత ప్రభుత్వ 14 సెప్టెంబర్ 1949 లో రాజ్యాంగ.బద్ధంగా గుర్తింపు నిచ్చింది స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం అనే నినాదంతో పాటు ఏక్ ఉదయ హో భారత్ జనని అంటూ ప్రజలను ముందుకు నడిపించిన భాష హిందీ అన్నారు. ఈ సమావేశం అనంతరం జహీరాబాద్ జోన్లోని వివిధ కళాశాలలు పాఠశాలలో నుండి వచ్చిన ఉపాధ్యాయులకు లెక్చరర్లకు సేవ రంగ ప్రతినిధులకు విద్యార్థులకు వారు కనబరిచిన ప్రతిభను గుర్తించి హిందీ ప్రచార సమితి జహీరాబాద్ ద్వారా సేవారత్నం సేవా శిరోమణి అనే బిరుదులతో ప్రశంస పత్రాలను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగినది.

ప్రజాజ్యోతి
సోమవారం 21 సెప్టెంబర్ 2026

# తుర్కలా ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం

## - స్నేహితురాలి గుర్తుగా తోటి స్నేహితురాళ విరాళాలు

## - స్నేహాన్ని గుర్తిస్తున్న 1997 బ్యాచ్

## - 28 ఏళ్ల స్నేహానికి ఇదే నిదర్శనం





**హత్నూర 20సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

మండల్ పరిధిలో ని ఆదివారం నాడు తుర్కల ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 1997లో పదవ తరగతి చదివిన విద్యార్థిని క్రీ,శే నిర్మల ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.ఆమెతో కలిసి చదువుకున్న సహ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితురాలిని మరువలేక, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వినూత్నంగా నివాళులర్పించారు.సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితురాలి పేరు చిరస్థాయిగా నిలిచేలా వారు చేసిన ఈ కార్యక్రమం స్థానికంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.తోటి స్నేహితురాలు నిర్మల రోడ్డు ప్రమాదంలో చనిపోయిందని ఆమె సహ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్నాం.ఆమె ఎప్పుడూ నవ్వుతూ ఉండేది.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,ఆమె గుర్తుగా ఏదైనా చేయాలని ఉద్దేశంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు, ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెడితే,మా నిర్మలకు పుణ్యం దక్కుతుందని మా నమ్మకం" అంటూ వారు తమ స్నేహాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డి నియామకంపై సంబరాలు

## - మున్సిపల్ కౌన్సిలర్ల హర్షం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా నారాయణ ఖేడ్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు షారుక్ ఖాన్, సుబుర్ తదితరులు చంద్రశేఖర్ రెడ్డిని భుజాలపై ఎత్తుకొని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ మాట్లాడుతూ.. పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డిని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ రెడ్డి నియామకంతో నారాయణఖేడ్ ప్రాంత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నాయకుడికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ముంతాజ్, మొహీత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుగ్గెల్లీ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన

## - హుగ్గెల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 20( ప్రజా జ్యోతి న్యూస్)**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హుగ్గెల్లీ గ్రామంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల విమల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. రిటైర్డ్ ఇంజనీర్ అంజయ్య తన సతీమణి కీ.శే.నర్సమ్మ టీచర్ జ్ఞాపకార్థం ఈ ఆర్వో ప్లాంట్‌ను గ్రామానికి అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసర మని అన్నారు. గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్‌ను అందించిన అంజయ్య దాతృత్వం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హుగ్గెల్లీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.విజేందర్ రెడ్డి, ఎలైట్ కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ జి.వెంకన్న, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ రామప్ప, సభ్యులు లక్ష్మారెడ్డి, అల్లంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ మహిపాల్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కె.రాజు, మాజీ ఎంపీటీసీ ఎ.రాములు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, నర్సింహులు, మునిందర్ రెడ్డి, బాల్‌రాజు, నరేష్, ఇసామోద్దిన్, ప్రవీణ్ పాండు, సలామాన్, కొనింటి. సతీష్, సిద్ధారెడ్డి, ఇంద్రారెడ్డి తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# వినాయకుని ఆశీస్సులతో గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలి

## - వెంకటేశ్వరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామంలో వినాయక మండపం వద్ద వెంకటేశ్వరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సు లతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు.అన్ని దానాల్లో అన్నదానం శ్రేష్ఠమైనదని, ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా వినాయకుని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ప్రేమానందం రాములు బాలరాజ్ గౌడ్ మహిపాల్ గ్రామస్తులు, వినాయకుని భక్తులు, యూవజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ఓంసాయి అగ్ని గణేశా కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం





**జహీరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ పట్టణ పరిధి లోని 24వ వార్డు కాంత రెడ్డి కాలనీలోని ఓంసాయి అగ్ని గణేశ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఆదివారం వినాయక మండపం దగ్గర భారీ అన్న సమారాధన భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సాహాల భాగంగా కాలనీ వాసులు గణేష్ కమిటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి అన్నదాన కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసి తమ దాతృత్యాన్ని చాటు కున్నారు." అన్నదానం మించిన దానం లేదు " అన్న సనాతన ధర్మ సూత్రాన్ని నిజం చేస్తూ సాగిన ఈ పవిత్ర మహోత్సవంలో కాలనీ వాసులు కాకుండా చుట్టు పక్కల కాలనీ వాసులు కూడా భక్తులు కూడా మహిళలు యువత, భక్తులు తరలివచ్చి స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు విఘ్నేశ్వరుని కృప కటాక్షా లతో కాలనీ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లా లని ఈ సందర్భంగా పూజలు చేస్తూ ప్రత్యేక పూజలు మంగళ హారతులు నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో ఓం సాయి అగ్ని గణేష్ ఉత్సవ కమిటీ కాంత రెడ్డి కాలనీలో ఆధ్యాత్మిక శోభతో కళకళ లాడగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు సమకూర్చి అన్నదానాన్ని విజయవంతం చేసి గణేష్ కమిటీ సభ్యులు, టీ. సందీప్, యు. మహేందర్, సంతోష్, సాయి, సందీప్, యు. దత్తు, సందీప్, ధనరాజ్, వినయ్ కుమార్, మాధవ్, తరుణ్, సంజీవ్, సాయి చరణ్, కార్తీక్, శివ రాజన్న, విష్ణు, ప్రణీత్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, కాలనీ వాసులు కృతజ్ఞతలు ప్రశంసలు తెలియజేశారు.

# కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన మంత్రి పర్యటన

## - ప్రార్థనలు.. విగ్రహావిష్కరణ.. పరామర్శ.. కార్యకర్తలతో సమావేశం

**వట్పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లావట్పల్లి మండలంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ, కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఒకే పర్యటనలో విగ్రహావిష్కరణ, అనారోగ్యంతో బాధపడుతున్న నాయకుడి పరామర్శ, ప్రత్యేక పూజలు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ మన్నే నర్సింలు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నర్సింలు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల రాంరెడ్డిని మంత్రి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తదుపరి మర్వెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశమయ్యారు. పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో కార్యకర్తల పాత్ర తదితర అంశాలపై వారితో మాట్లాడారు. అనంతరం శ్రీ సిద్ధివినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి పర్యటనతో వట్పల్లి మండల కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో పీసీసీ ఉపాధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్, వట్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వజనాల విశ్వాస్, మాజీ మండల అధ్యక్షుడు ప్రతాప్ రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ఉసిరిక పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు శేరి జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, దిగంబర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు







శేషారెడ్డి, పెద్దపట్ల వినయ్ గౌడ్ కార్తీక్ మాజీ సర్పంచ్ చరణ్ రవీందర్ మోహన్ మైపాల్ రెడ్డివీర రెడ్డి, నాగరాజు అరవింద్. సాయి వీరేశం వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్యాకుమారి నుంచి కశ్మీర్‌కు పాదయాత్ర

## - రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే సంకల్పంతో యాత్ర .

## - ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ కార్యకర్తలు .

**కల్హేర్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:**

దేశ అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలనే ఆకాంక్షతో కాటూరి వెంకటేశ్వర్ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా ఆదివారం కల్హేర్ మండలం మాసాన్‌పల్లి గ్రామానికి చేరుకున్న కాటూరి వెంకటేశ్వర్‌కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనను కలిసి అభినందించి, పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# సాహితీ సందడి.. కవితల సమ్మేళనం

## - శతకావిష్కరణ, కవి సమ్మేళనం

## - భారీ సంఖ్యలో తరలివచ్చిన కవులు, కళాకారులు





**జహీరాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)**

ఝరాసంగం మండలం బర్దిపూర్ లోని దత్తగిరి ఆశ్రమంలో ఆదివారం శతకా విష్కరణ, కవి సమ్మేళనం ఘనంగా నిర్వ హించారు. సంగారెడ్డి, వికారాబాద్, జహీరాబాద్, సదాశివపేట, మునిపల్లి, ఝరాసంగం, న్యాల్‌కల్, నారాయణఖేడ్, బీదర్ తదితర ప్రాంతాలకు చెందిన కవులు, కళాకారు లు, తెలుగుఉపాధ్యాయులు హాజరై తమ కవితలను వినిపించారు. కవుల కవితలు, సాహిత్య ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి అవధూత గిరి మహారాజ్, డా.సిద్ధేశ్వరా నందగిరి మహా రాజ్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.రాచయ్య స్వామి, నందినిగిరి మాత, అవధా నులు అశువుల భాను ప్రకాష్, యాదా చార్యులు, శేషరావు తదితరులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా కట్టా ప్రభాకర్ రచించిన 'బర్దిపూర్ దత్తాత్రేయ శతకం', 'శ్రీ వెంకటేశ్వర వినూత్న శతకం' పుస్తకాలను ఆవిష్కరిస్తున్న పీఠాధిపతులు ఆచార్యులు, కవులు. అనంతరం కవి సమ్మేళనం నిర్వహించగా పలువురు కవులు తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో కవులు, సాహితీవేత్తలు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతలమయంగా కల్హేర్‌మహదేవ్‌పల్లి 'ఎక్స్' రోడ్డు

## - ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న రహదారి..

## తక్షణ మరమ్మతులకు స్థానికుల డిమాండ్

**కల్హేర్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:**

కల్హేర్ నుంచి మహదేవ్‌పల్లి 'ఎక్స్' రోడ్డుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. గుంతల్లో నీరు చేరి చిన్నచిన్న చెరువులను తలపిస్తుండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనాల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రహదారి దుస్థితిపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు వాపోతున్నారు.

**రోడ్డు మంజూరైందంటున్నా.. పనులు ఎక్కడ?**

కల్హేర్‌మహదేవ్‌పల్లి 'ఎక్స్' రోడ్డుకు నిధులు మంజూరయ్యాయని



అధికార కాంగ్రెస్ నేతలు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రహదారి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం సంభవించేలోపే సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు పూర్తిస్థాయి మరమ్మతులు



చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మాదిగల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలి

## - మల్లేపల్లిలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక

## - ఎం ఆర్ పి ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బుచ్చంద్ర మాదిగ

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండలం మల్లేపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్), మాదిగ స్టూడెంట్ ఫోరం (ఎం ఎస్ ఎఫ్) నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవరంపల్లి అశోక్ సభాధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎం ఆర్ పి ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు బుచ్చంద్ర మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి నల్లోల ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ గ్రామస్థాయిలో సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మాదిగల సమస్యలను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లవచ్చున్నారు. మాదిగ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని, విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు బాధ్యతతో పనిచేస్తూ గ్రామంలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్ కార్యకలాపాలను విస్తరించాలని కోరారు.

**ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీ**

అధ్యక్షులు: పల్లె శ్రవణ్ కుమార్
ఉపాధ్యక్షులు: సమ్మని అదిత్య, కలివేముల సునీల్ కుమార్, గూడెం సతీష్ కుమార్
ప్రధాన కార్యదర్శి: సమ్మని సాయి కుమార్
కార్యదర్శి: కలివేముల అరవింద్
కోశాధికారి: పులిమామిడి భాను ప్రసాద్
సోషల్ మీడియా ఇంచార్జ్: జోగు రమేష్
సలహాదారులు: డి. నరేష్, ఎం. రాజేందర్, జోగు సురేష్, ఎస్. శ్రీకాంత్.

**ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీ**

అధ్యక్షులు: రాగులపల్లి సతీష్ కుమార్
ఉపాధ్యక్షులు: కలివేముల జశ్వంత్



ప్రధాన కార్యదర్శి: కలివేముల పవన్ కుమార్
కార్యదర్శి: సమ్మని ప్రశాంత్
సోషల్ మీడియా కార్యదర్శి: జోగు రమేష్.

నూతన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థాయిలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ ఎఫ్ లను మరింత బలోపేతం చేస్తూ మాదిగల హక్కులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ ఎఫ్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

---

# గొల్లపల్లిలో రెండు ఫామ్ పాండ్ల నిర్మాణం పూర్తి

## రైతులను ఘనంగా సన్మానించిన అధికారులు..ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారుల సూచన






**కొండాపూర్ ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫామ్ పాండ్ నిర్మాణ కార్యక్రమానికి కొండాపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంచి స్పందన లభించింది. గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఫామ్ పాండ్ నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి ప్రభాకర్ రెడ్డి, పత్తేపురం రామ్ రెడ్డి ఫామ్ పాండ్ నిర్మాణాలను పూర్తి చేయడంతో అధికారులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఏపీవో వీరప్ప రైతులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునేందుకు ఫామ్ పాండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపం వద్ద వైద్య రక్తదాన శిబిరం

## త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు






**వట్పల్లి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వట్పల్లి మండలం కేరూర్ గ్రామంలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఎమ్మెన్నార్ హాస్పిటల్ సహకారంతో వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు. పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండటం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. కార్యక్రమంలో అఖిల్, నాగరాజ్, జ్ఞానేశ్వర్, సాయినాథ్, గౌడ్, చరణ్, అభిరామ్, ప్రవీణ్ కుమార్, వంశీ, మహేష్, శ్రీకాంత్, విశాల్, విజయ్, నవీన్ తదితరులతో పాటు ఎమ్మెన్నార్ హాస్పిటల్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కూలవడానికి సిద్ధంగా ఉన్న ప్రాచీన భవనం

## - ఎప్పుడు ఎవరి ప్రాణాలు తీస్తుందో తెలియదు

## - స్థానికుల్లో ఆందోళన





**కల్హేర్ , సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి:**

సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రాచీన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరి, ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి నిర్వహణ లేకపోవడంతో భవనం గోడలు బీటలు వారి, రాళ్లు ఊడిపడే స్థితికి చేరుకున్నాయి. పైకప్పు కూడా పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. భవనం పక్కనే నివాస గృహాలు, రాకపోకలు సాగించే రహదారి ఉండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసే సమయంలో గోడలు మరింత బలహీనమయ్యే అవకాశం ఉందని, చిన్నపాటి ప్రమాదం జరిగినా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**“రెండుసార్లు కూలిపోయిన ముందు, వెనుక భాగాలు ”**

ఇప్పటికే ఈ భవనం ముందు భాగం, వెనుక భాగం రెండుసార్లు కూలిపోయాయని స్థానికులు తెలిపారు. ఇప్పుడు మిగిలిన భాగం కూడా ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళనతో ఉన్నారు.

**అధికారులకు స్థానికుల విజ్ఞప్తి**

సర్పంచ్, గ్రామ పంచాయతీ శాఖాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భవనం యజమాని, సర్పంచ్, పంచాయతీ అధికారులు కలిసి భవనం పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకర భాగాన్ని గుర్తించి, ఇంటి యజమాని మరియు రహదారిపై వెళ్లే వారి ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.